


శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: ప్రారబ్దము – సాధన -- గురుకృప**

సంపుటి: 01 సంచిక: 05

03-December-2017


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Caset9a_Saranagathi_Dharmam_Prayathnam.mp3 శ్రీ సార్ ఆరతి తరువాత చెప్పిన ఈ సందేశంలో మొదట మానవ జీవితాన్ని సార్ధకం చేసుకోవటానికి ఆరతులను, బాబా గురు సమాగమం ద్వారా ఇచ్చిన సందేశాన్ని చెప్పి, ఎట్టి ప్రారబ్ధాన్ని ఐనా గురు కృపగా మార్చుకునే సాధన ఎలా చేయాలో, అట్టి ప్రయత్నం ఎంత ముఖ్యమో, దానికి మెచ్చి బాబా శ్రీ మాస్టారు చేసే ధర్మాచారణను సంపూర్ణ శరణాగతిగా ఎలా తీర్చిదిద్దారు వివరించారు.

**అనేక జన్మ సంప్రాప్త కర్మ బంధ విదాహినే – జ్ఞానానల ప్రభావేన తస్మై శ్రీ గురవే నమః**


## ప్రారబ్ధం–గురుకృప

శ్రీ సార్ మాస్టారిని సమయందొరికినప్పుడల్లా అడిగే ప్రశ్న “మానవ ప్రయత్నమా – దైవ నిర్ణయమా!“ అని. దీనికి జవాబే “ప్రారబ్దానికి-గురుకృపకూ “ గల సామ్యాన్ని కూడా వివరిస్తుంది. శ్రీ సార్ “మాస్టారిబోధామృతం” లో సుబ్బమాంబగారికి శ్రీ మాస్టారు వ్రాసిన letter అందిస్తూ “మన ప్రయత్నం వల్లనే అవుతాయని కాదు. యత్నం చేయవలసిన మన కర్మను నివారించుకొనుటకే” అనేది మానవ యత్నాన్ని సూచిస్తే, “భక్తుడు సద్గురు కృపకు పాత్రుడయ్యాడంటే అతనిని సద్గురువు ఎలా నడిపిస్తాడనేది చాలా చిత్రంగా ఉంటుంది. ఆ భక్తుని భవిష్యత్ ఫిల్మ్ అంతా సద్గురుని దగ్గర ఉంటుంది. దానిని తగు రీతిగా సద్గురువు మార్చగలరు.” అన్నది గురుకృపకు వున్న శక్తిని, సద్గురుని పాత్రను తెలుపుతుంది. “కష్టాలు అనుగ్రహానికి గుర్తు”, “నిజమైన భక్తునికి ఎన్ని అవాంతరాలు వచ్చినా అవి చివరకు అతని మేలుకే” మొ||వి కూడా ప్రారబ్ధం నిజమైన భక్తునకు ఎలా సహకరిస్తుందో, అదే గురుకృపకు ఎలా దారి చూపుతుందో శ్రీ మాస్టారు చెప్పినట్లు “శ్రీ సాయి అదృశ్య అభయ హస్తం” గా ఎలానడిపిస్తుందో శ్రీ సార్ వంటి మహాత్ముల జీవిత సంఘటనలలో, అనుభవాలలో చూడవచ్చు.

శ్రీ సార్ అన్నగారిని సార్ వాళ్ళ అమ్మగారు చదివించటానికి నెల్లూరు పంపితే వారు సరిగా చదవక ఆటలలో మునిగారు. ఆ కారణంగా శ్రీ సార్ ను వాళ్ళ తల్లిదండ్రులు పై చదువులకు (6 వతరగతి) నెల్లూరు పంపక వారి ఊరైన చెముడుగుంట లోనే 6 వ తరగతి మూడుసార్లు చదివించారు. ఇది ప్రారబ్దానికి ఉదాహరణ అయితే సార్ వాళ్ళ teacher రూపంలో పై చదువులకు ప్రోత్సహించి దానికి చిన్న నిరాహార దీక్షను సూచించటం మానవ ప్రయత్నానికి దారి తీసింది. వారి teacher చెప్పినట్లే సార్ ఒక రోజంతా పచ్చి మంచి నీళ్ళు తాగకుండా ఆ చిన్న వయస్సు లోనే పట్టుదలగా తనను పై చదువులకు పంపమని నిరాహారిగా పడుకున్నారు. ఇంక వాళ్లమ్మ గారు చేసేది లేక ఒప్పుకుంటే సార్ హైస్కూల్ చదువులు ఎన్నో కష్టాలకు ఓర్చి వారి మేనమామ గారింట్లో పూర్తి చేసారు. తరువాత కాలేజి చదువులకు మరలా సౌలభ్యం కుదరలేదు (ప్రారబ్ధమా అన్నట్లు). శ్రీ సార్ కాలేజికి రోజూ 8 KM నడచి వెళ్లి అయినా చదువుటకు సిద్ధపడగా భగవత్ కృప వలన అచ్చటి హాస్టల్లో Accomodation దొరికి అవి పూర్తి చేయటం జరిగింది. ఆ తరువాత కూడా“ ప్రారబ్ధమో, దైవ నిర్ణయమో“ భగవంతునికి ఋణ పడరాదనే భావంతో చివరికి రైల్వే పనికి



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

గుడా సిద్ధమైతే సార్ కి ఆ ఉద్యోగం ఈయలేదు. దైవ కృపవల్ల అప్పుడు teacher పోస్ట్ వచ్చింది. శ్రీ సార్ వాళ్ళ నాన్న గారికి పేరే మేనమామ (అమ్మగారి తండ్రి) ఎంతో సాయం చేసారు అనే కృతజ్ఞతతో అమ్మగారిని వివాహం చేసుకోదలచుకుంటే సార్ తల్లి గారు కాని, అన్న కాని ఇష్ట పడక సార్ కు రావలసిన వాటా డబ్బులు మొ || ఇవ్వమన్నారు (ఇది ఒక రకమైన ప్రారబ్ధమేనేమో). కానీ సార్ మానవ విలువలకు, కృతజ్ఞతకు ఎక్కువ విలువ ఇచ్చి(మానవ / మానసిక యత్నంతో అధిగమించి) అమ్మగారిని వివాహ మాడారు. అది రానున్న కాలంలో సార్ చేసే భగవత్ సేవకు ఎంతో సహకారి కావటం గురు కృప కాక మరేమిటి?

సార్ కి వివాహమై ఉద్యోగం చేస్తున్న తరుణంలో విపరీతమైన ఆయాసం, ఆస్మా వచ్చాయి. ఆ బాధ లారి క్రింద పడి చనిపోవాలనేటంత గానూ, శ్వాస లో ఇబ్బంది, ఆయాసం ఉండేవి. ఇది ప్రారబ్ధవసాన సంభవించినదే అయినా, గురు కృపకు ఎలా దారి తీసిందో, ప్రారబ్ధాన్ని గురు కృపగా మలచుకునే సాధనా యత్నం సార్ జీవితంలో ఎలా చేశారో మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. అప్పటికే శ్రీ భరద్వాజ మాష్టారితో పరిచయం, అనుభవమూ వున్నా ఈ అనారోగ్యం విషయం మాష్టారితో చూచాయగా ప్రస్తావించారే కానీ మాష్టారిని దీని నివారణకై గట్టిగా ప్రార్ధన చేయలేదు. శ్రీ సార్ కు అప్పటికి గల ఓరిమి, కష్టాలను ధైర్యంగా అనుభవించే ప్రయత్నం అనే సద్గుణాలు ఇక్కడ కనబడతాయి. శ్రీ మాష్టారి సూచన మేరకు శ్రీ సార్ శ్రీ వెంకయ్య స్వామివారిని కూడా ఆ తరుణంలోనే దర్శించారు. కాని శ్రీ స్వామివారి సన్నిధిలో తన లోని దుర్గుణాలు (కుసంస్కారాలు) తొలగేందుకు సాధ్యమైనంత గడపమన్న శ్రీమాష్టారి ఆదేశాన్ననుసరించి, శ్రీ సార్ ఆయాసంతో పడే భాధను వారి అమ్మగారు, భార్య మొ|| వారు నిర్విరామంగా కలత చెందుతుండగా వారికి విశ్రాంతి ఇవ్వటం కోసం, శ్రీ స్వామి సన్నిధికి దొరికినప్పుడల్లా చేరేవారు. ఇది మానవ యత్నాన్ని సూచిస్తే, గురు కృపగా శ్రీ స్వామి వారు సార్ అడుగకనే, ఏ ప్రార్ధనాలేకనే, శ్రీ సార్ ఆయాసాన్ని వారి సన్నిధికి చేరినంతనే మాటు మాయం చేసే కృప వర్షించి తన గొప్పదన్నాన్ని చవిచూపించటం, సార్ ను శరణాగతుని చేసుకోవటం చేసారు. ఇంకొన్నాళ్ళకు ఈ ఆయాసం అనే ప్రారబ్ధాన్ని ఒక మిషగా పెట్టు కొని చమురు లేకుండా కాల్చు అని నూనె పదార్ధాలు నిషేధించటం, అలానే శ్రీ సాయి రూపంలో ఉప్పు పులుపు కారం లేకుండా తినమన్న ఆదేశంతో కఠోర నియమ పాలనకు ఉద్యుక్తుల్ని చేయటం చేసారు. శ్రీ సార్ ప్రారబ్ధాన్ని ఖర్చు చేసుకోవటం గూర్చి మాష్టారు వ్యాఖ్య చెబుతూ దానిని నెమ్మదిగా అనుభవించటమా(ఖర్చు చేసుకోవటమా) లేక ఎక్కువగా తగిన తీవ్రంగా ఖర్చు చేసుకోవటమా అనేది కూడా మన మీద ఆధార పడుతుందన్న దానికి వివరణను అది సాధనగా ఎలా మలచుకోవాలో వివరిస్తూ ధ్యాన యోగ సర్వస్వంలో సూఫీ సాదువులు ముళ్ల కంబళులు ధరించి నిరంతరం కొంత కొంత అనుభవిస్తూ సాధనకు unfit కాకుండా ఉపయోగపడేలా మలచుకోవటం గూర్చి చెప్పినవి సార్ ఈ నియమపాలన ఆచరణాత్మక వివరణ. ఈ నియమ పాలన ఆచరించే శ్రద్ధను అనుసరించి

i)శ్రీ స్వామి సార్ కు “చిన్నతప్పైనా తప్పే” అనే సూచన, హెచ్చరిక,

ii) భవిష్యత్ లో గొలగమూడి లో రాత్రి నిద్ర చేసే నియమం ఏర్పరచటం


iii) ఆ పై గొలగమూడి దాటితే గాడిదతో సమానం అన్న సూచనా, హెచ్చరిక;

iv) “నీ అన్నం నీవు తిను” అన్న నియమాన్ని ఆచరింప చేయటం లోని అనుభవాలు,

సార్ యొక్క సాధనా తీవ్ర గతిని, మానవ యత్నానికి వున్న విలువను దాని పరాకాష్ట ను, శరణాగతి యొక్క తారాస్థాయిని సూచిస్తున్నాయి. దీనివల్ల శ్రీ సార్ కు పుష్కలంగా గురు కృప ఎలా అనుభవమై స్తైా “గురుస్తుతి” అనే గ్రంథంలో లెక్క లేని దివ్య అనుభవాలు సూచిస్తే, ప్రారబ్ధాన్ని మానవ యత్నం ద్వారా పూర్ణ గురు కృప గా మలచుకున్న వారి దివ్యస్థితి ఎంత అద్భుతమూ, అది వారిని ఆశ్రయించిన



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

వారికి కూడా ఎంతటి సౌలభ్యాన్ని ఉత్తమ మార్గాన్ని ఇస్తుందో మనలో ఎందరికో సార్ సాంగత్యంలో, సన్నిధిలోని అనుభవాలు ప్రత్యక్ష ఉదాహరణలు. శ్రీ మాస్టారు సరి అయిన సాధకుడు ఏ గాలికి తగ్గ తెరచాప ను ఆ సమయంలో పట్టి తన నావ ముందుకు సాగేట్లు చూచుకుంటారనే మాటకు శ్రీ సార్ కు నియమ పాలనలలో వచ్చిన పెద్ద పెద్ద అడ్డంకులను గురుకృప గా మలచుకున్న సంఘటనలు ఉదాహరణలు.

- చేయి విరిగిన సంఘటనలో గొలగమూడి దాటకనే స్వామి కృపవల్ల నయం చేసుకున్న సంఘటన
- కాళ్లు విరిగిన సంఘటనలో కూడా ఆసుపత్రి పాలు కాక పుత్తూరు డాక్టర్‌నే గొలగమూడి రప్పించి కట్టు కట్టిన సంఘటన

దీని ద్వారా గజనిమ్మ చెట్లకు నారదబ్బకాయలు కాయించినంతటి గురుకృపను చవి చూడటమే కాక "ఇంద్రియాలకు చలించని నావ ప్రయాణం" సాగించి భగవత్ తత్వాన్ని అనుభవైక వైద్యం చేసుకున్న స్థితితో ఎందరికో ఆరోగ్యాన్ని (ఉ|| శివ రత్నం, సాయి మొ||), విద్యనూ, వుద్యోగాని (శివరత్నం, నగేష్, ప్రసాద్ మొ||), ఆధ్యాత్మిక సంస్కారాన్ని ప్రసాదించారు. ఈ రీతిన సార్ జీవితమే ప్రత్యక్ష నిదర్శనంగా బోధించిన బోధగా ప్రారబ్ధాన్ని చక్కటి అవగాహన, శరణాగత తో కూడిన మానవ యత్నంతో పూర్ణ గురు కృప కు పాత్రులయ్యేట్లు మన అందరిని నడిపించమని ప్రార్థిస్తూ **మీ సాయి**

00000000000000000000000000000000000000000000000000000000000000000000000000000000000000000000


సార్ కృపతో తన ప్రారబ్ధ ప్రకారం వచ్చిన అలివి కాని వ్యాధులను నిర్మూలన చేసుకున్న శ్రీ శివరత్నం గారు తన అనుభవాలను ఇలా చెపుతున్నారు.

నా పేరు శివరత్నం. మాది సైదాపురం మండలం. కొర్లపాడు అనే పల్లెటూర్లో ఒక నిరుపేద కుటుంబం. మా నాన్నగారు నాకు 20సం||లు వచ్చేటప్పటికి మా నాన్నగారికి పెద్ద వయస్సు రావటం మా అన్న చదువుకు వ్యయం ఇలా ఉండగా ఎగ్జామ్ ఫీజు కట్టలేక MA ఎగ్జామ్స్ కూడా వ్రాయలేక పోయిన పరిస్థితి. అది 1997 వ సం|| ఇలా ఉండగా విద్యానగర్ లో శ్రీ మాస్టర్ నిర్మించిన శ్రీ సాయిబాబా మందిర నిర్వహణకు ఒక విశ్వాస పాత్రుడైన గుమస్తా, మరియు మేనేజర్ కావలసి వచ్చి తెలిసిన వారు నన్ను రిఫర్ చేయగా నాకు బాబా ఆహ్వానం వచ్చింది. నేను అ భగవంతుని దయ వల్ల ఆ పనిలో నిమిత్తం శ్రీ సాయిబాబా విద్యానగర్ మందిరంలో పని చేయుటకు ఒప్పుకుని వెళ్ళాను. అప్పటి నిర్వాహకులైన శ్రీ సూర్యనారాయణ గారు బాబా పనిలో ఉండవలసిన జాగ్రత్త హెచ్చరిస్తూ నా పర్సనల్ వి వ్రాసుకోవటానికి ఆఫీస్ పెన్ వాడినా బాబా ఒప్పుకోరని చెప్పారు. ఈ సూర్యనారాయణ గారికి ఇదివరలో శ్రీ భరద్వాజ మాస్టారి పరిచయం వారి ఆశీస్సుల వల్ల షిర్డీ వెళ్ళటం అచ్చట సాయి అనుగ్రహం లభించటం జరిగింది. వారి మాటకు ధర్మానికి విలువ ఇస్తూ నేను అచ్చట మందిర నిర్వహణ నా శక్తి మేరకు స్వప్రయోజనాలకు వాడకుండా చేస్తుండేవాడని. శ్రీ మాస్టారి సాంగత్యం గల ఎందరో ఆ మందిరానికి రావటం వారందరి సాంగత్యం వల్ల శ్రీ భరద్వాజ మాస్టారి గొప్పదనం, అందరిలో బాబాను చూచి శ్రీ మాస్టర్ చేసిన సేవ, సహాయం నన్నెంతో ఆకట్టుకున్నాయి. శ్రీ మాస్టారు సేకరించిన మహాత్ముల చరిత్రలు చదువుతూ గడిపేవాడిని. వానిలో యోగసాధన, ప్రాణాయామంకు సంబంధించిన పుస్తకం ఒకటి నన్ను ఎంతో ఆకట్టుకుంది. అది చదివిన వెంటనే నా మిత్రుడు ఒకరు యోగంలో MA పట్టా తీసుకుని రావటం అతను ఓకే గురువుగారి యోగసాధన సూచనల CD ఇవ్వటం జరిగింది. అ ప్రకారం యోగాభ్యాసం చేస్తుండేవాడ్ని. ఆ యోగాభ్యాసం ఖాళీ

కడుపుతో గానీ లేదా గోరు వెచ్చ నీటిలో కడుపు కొంత శుద్ధి అయ్యాక కానీ చేయాలి. ఒకరోజు అలా వీలుపడకనే శీర్షాసనం ప్రాణయామాలతో కూడిన ఆ యోగాభ్యాసం చేస్తుండగా శ్వాస క్రమం తప్పిపోయింది. ఎంతో భారమైంది. సహజంగా అందాల్సిన శ్వాస దానంతట అది అందకుండటంతో ఎంతో ప్రయాసగా పీల్చాల్సి రావటం, విపరీత భయం, దాని వల్ల అరుగుదల, నిద్ర మొ|| వానిలో ఇబ్బందులు ఇలా మొదలయ్యాయి. మాములు డాక్టర్ల నుండి ప్రముఖ డాక్టర్లను సంప్రదించినా వారు ఏమీ ఇబ్బంది లేదని చెప్పారు. కానీ నాకు మాత్రం చాలా ఇబ్బందిగా ఉండేది. ఇలా ఉండగా 1998లో శ్రీ రవికుమార్ గారితో కలిసి శ్రీ సుబ్బరామయ్య సార్ ను దర్శించుకున్నాను. అంతకు కొద్ది ముందే శ్రీ సార్ వ్రాసిన "నాకు తెలిసిన మాస్టారు" (తక్కువ పేజీల మొదటి ముద్రణ) గ్రంధంలోని మాష్టారితో అనుభవాలను, వారి గొప్పదన్నదాన్ని చూచి ఎంతో పరవశించాను. సార్ ను కూడా దర్శించుకోవాలన్న ఆరాటం కలిగింది. రవికుమార్ గారితో కలసి శ్రీ సార్ ను దర్శించుకున్నప్పుడు సార్ ఒక సాధకులుగా కానీ, ఇంకా ఆధ్యాత్మికతలో పరిచయమున్న వారిగా కానీ అనిపించలేదు. శ్రీ సార్ కు నేను ఏమీ నా బాధ చెప్పలేదు. సార్ నన్ను వారం వారం గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధికి రమ్మని చెప్పారు. నేను casual గా సార్ దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాను. తరువాత అప్పుడప్పుడు శ్రీ రవికుమార్ గారి తో కలిసి గొలగమూడి వెళ్ళేవాడిని. సార్ అప్పట్లో దర్గా స్వామి గురించి చెప్పి దర్శించుకోమని చెప్పేవారు. నా బాధ ఆ తరుణంలో చాలా ఎక్కువగా ఉంది. శ్రీ సార్ కు నా బాధ గురించి చెపితే శ్రీ దర్గాస్వామి వారిని దర్శించుకో మన్నారు. శ్రీ దర్గా స్వామి దర్శనం చేసుకున్నప్పుడు స్వామి "ఎవరు పంపిస్తే వచ్చావని" అడిగితే నేనే వచ్చానని చెప్పాను. అ మాటకు స్వామికి చాలా కోపం వచ్చింది. వెంటనే నేను శ్రీ సుబ్బరామయ్య సార్ పంపారని, నాకు శ్వాస కృత్రిమమై భారమైనదని చెబితే స్వామి "శ్వాస ఒక ప్రవాహంలాంటిదని దానికి ఆనకట్టలు మనం వేయలేమని చెప్పి నీవు చావ వని" భరోసా ఇచ్చారు. నాకు అచ్చట కొద్దిగా ఊరట కలిగింది. కానీ నా భారం, బాధ మాత్రం తగ్గలేదు. అప్పటికి విద్యా నగర్ లోనే ఉండేవాడిని. ఆ సమయంలో తీవ్రమైన కరువు, అనావృష్టి ఏర్పడి పంటలకు ఎంతో నష్టం వాటిల్లడం వల్ల ఎంతోమంది అన్నానికి సైతం ఇబ్బంది పడటం జరిగింది. ఆ సమయంలో నాకు అందరికీ మేలుగా బాబా సేవగా ఏదో ఒకటి చేయాలనిపించింది. బియ్యం దొరకడమే ఇబ్బందిగా ఉన్న ఆ సమయంలో వర్తకులు బియ్యం రేటు కూడా మూడింతలు పెంచేసారు. నేను గూడూర్ లో బియ్యం మిల్లులో తక్కువ ధరకు దొరికే బియ్యం అచ్చట కొని స్వయంగా తెచ్చి మా ఊరు లో లాభం తీసుకోకుండా అమ్మటం గొప్ప సేవ అనిపించి సార్ కి చెపితే 2000 రూపాయలు ఇచ్చి ఆ డబ్బు పెట్టుబడిగా పెట్టి ఆ పని ప్రారంభించ మనటం అలా చేయ గలగటం జరిగింది. అలాగే ఎన్నో మందిరాలు బీడు పట్టి ఉండటం బాధనిపించి సార్ తో విన్నవిస్తే 116 రూపాయలు ఇచ్చి ఖర్చు చేయక పూజలో పెట్టి విరాళాలు సేకరించి ఆ మందిరాలలో దీపం పెట్టమంటే డబ్బు, బియ్యం, సరుకులు; సిమ్మెంటు, ఇసుక, రాళ్లు మొ రూపంలో విరాళాలు కొన్ని వేలు వచ్చాయి. దానితో సంతర్పణ చేసిన రోజునే కుంభవృష్టి కురిసి అనావృష్టి తీరటం జరిగింది. ఇలా ఆర్జించిన పుణ్యం వల్ల నేమో నాకు గురు దర్శనం కావాలని గురుచరిత్ర శ్రద్ధగా పారాయణ చేయగా శ్రీ సార్ కలలో దర్శన మిచ్చారు. ఇంకా జాప్యం చేయక శ్రీ సార్ దగ్గరకు వచ్చి సార్ కు సరండర్ అవ్వాలని సార్ దయతో ముందు నా శ్వాస అస్వస్థత తొలగించుకోవాలని సార్ వద్దకు వచ్చి చెప్పుకున్నాను. సార్ కొంత ధ్యానస్థమై "నీవు చనిపోవు" అని ప్రాంసరీ నోటు రాసిస్తాను అన్నారు. కొంత ధైర్యం వచ్చింది కానీ ఇంకా నా వ్యాధి తగ్గలేదు. కొద్ది రోజులలో మరలా సార్ వద్దకు వచ్చి ఇంక మీరేమైనా చేయండి సార్ నేను ఈ రోగం మాత్రం భరించలేను అని విన్నవిస్తే సార్



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్




శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

40 రోజులు వెంకయ్య స్వామి దీక్ష చేయమని గొలగమూడి దాటవద్దని దీక్ష సమయంలో ప్రదక్షిణలు చేయమని ఎన్ని గంటలు ప్రదక్షిణ చేయాలో చిటిలు వేయ మన్నారు. 5గంటలు ఒక చీటీ, 6గంటలు ఒక చీటీ, 7గంటలు ఒక చీటీ వేస్తే 5గంటలు ప్రదక్షిణలు చేయమని వచ్చింది. బ్రతుకు జీవుడా అనుకుని 5గంటలు ప్రదక్షిణలతో నా దీక్ష మొదలుపెట్టాను. కానీ నాకు ప్రదక్షిణలపై ఎట్టి విశ్వాసం లేదు. పైగా ఏవో ఆలోచనలతో చేసే ప్రదక్షిణల వల్ల నా రోగం తగ్గదని శ్రీ సార్ కు చెప్పడం కూడా జరిగింది. సార్ నీ వవన్ని ఆలోచించకుండా ప్రదక్షిణలు చేయమన్నారు. ప్రదక్షిణలు చేస్తుండగా కొద్ది రోజుల తర్వాత ఒక అమ్మాయి నా కంటే ముందే తెల్లవారుజామున 2 గంటలు ప్రదక్షిణలు తడి బట్టలతో స్టార్ట్ చేసేది. నా ప్రదక్షిణలలో ఇంక "ఈ అమ్మయికి ఎంత శ్రద్ధ, ఇలాంటి అమ్మాయిని (ఈ అమ్మాయిని!) పెళ్లిచేసుకోవాలి" అని ఇలా ఆ అమ్మాయి గురించే ఆలోచనలన్నీ తిరుగుతుండేవి. నా శ్వాస ఇబ్బందికి చేస్తున్న సంగతి, శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధిలో వున్న సంగతి, దీక్ష అనుకున్న సంగతి ఆ సమయంలో మరుగున పడ్డాయి! కొద్దిరోజుల తరువాత ఆ అమ్మాయి కనిపించడం మానేసింది. ఇంకా ఆ అమ్మాయి గురించే ఆలోచనలు. నా పరిస్థితి నాకే దారుణ మనిపించింది. నేను ఇలా ప్రదక్షిణలు చేస్తే ఏమీ ఉపయోగం లేదనిపించి, సార్ ఒకసారి సైకిల్ మీద వెళ్లబోతుంటే handle పట్టుకుని, సార్! నా ఆలోచనలన్నీ ప్రదిక్షిణలు చేస్తుంటే ఒక అమ్మాయి మీదే తిరుగుతున్నాయి. ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుంటే బాగుంటుందని, అలా! ఇంక నా ప్రదిక్షిణలు ఏమి ఉపయోగం అంటూ నా సంగతి తేల్చమని సార్ ను demand చేశాను. సార్ – మన అభిప్రాయాలతో వాళ్ళ భక్తి ని ASSES చేసి పెళ్లి చేసుకుంటే ఎంత ఇబ్బంది పడాలో ఒకటి రెండు EXAMPLES చెప్పి, నువ్వు ముందు దీక్ష పూర్తి చెయ్. నాకు ఇవ్వన్నీ అనవసరం, చెప్పకు! అని విసురుగా చెప్పి వెళ్ళిపోయారు. అలా ఇంకా ప్రదక్షిణలు చేస్తుండగా 33 రోజులు కాగానే ఒక రోజు ఉదయం 9 గం. లకు స్వామి విగ్రహం ముందు కూర్చున్నపుడు ఎదో ప్రవాహంలా శ్వాస జల జల మని క్రిందకు జారి ఎంతో తేలిక అయింది. ఎంతో సంతోషంతో సార్ వద్దకు వచ్చి చెబితే సార్, స్వామితో 'స్వామి ఇదే ఇతనికి PERMANENT చేయండి. మరల ఇబ్బంది రాకుండా చేయండి' అని చెప్పారు అది 2000 సం .. అప్పటి నుంచి మరల శ్వాస ప్రాబ్లెమ్ గాని మరల దాని వల్ల వచ్చే ఇతర ఇబ్బందులు గాని రాలేదు. ఇంక ధృడంగా శ్రీ సార్, స్వామి ల గొప్పదనం అనుభవమై, తెలిసి శ్రీ ఉపాశని బాబా 4.సం.లు. ఉండమంటే ఉండకుండా వెళ్ళిపోయారు. నేను 'సార్, స్వామి' లను వదలకుండా 4 సం. లు అయినా ఉండాలని అనుకున్నాను. వారి సన్నిధి వదిలి వెళ్ళాలని కూడా అనిపించలేదు. సార్ "నాకు job లేదు, జీవనోపాధి ఎలా" అని విన్నవించుకుంటే ఒక గోతా పరుచుకుని, సార్ పుస్తకాలూ, మాష్టారు పుస్తకాలూ పెట్టుకుని (ఎండలో) అమ్ముతూ ఉండమన్నారు. దానికి PERMISSION ఆశ్రమం వారి నుండి 'నేను నిరుద్యోగి ని' అని చెప్పి తీసుకోమన్నారు. అలా చేయడానికి ఇబ్బంది గా నాకు నా పూర్వ వైభవం గుర్తు వచ్చింది. విద్యానగర్ లో సుఖంగా మందిరం లో గౌరవంగా జీవించడానికి, ఇక్కడ రోడ్డు మీద అమ్ముకోవడానికి ఎంత తేడానో, కష్టమో అనిపించింది. 3 రో. లు ఆలోచించాక సార్ కు SURRENDER కావడం అంటే ఆయన చెప్పింది వినాలన్న గుర్తు, ఇది వరలో శ్రీ సార్ మాట వినటం వల్ల కల్గిన అద్భుత లాభం (అనుభవం) మననం చేసుకుని అలా పుస్తకాలు పెట్టి అమ్మడానికి ఒప్పుకున్నాను. శ్రీ సార్ చిత్రంగా ఇప్పుడు ఆ పని అవసరం లేదని, సార్ చేసే నిర్మాణాల పనుల లోను ఇతర పనుల లోను నన్ను పూర్తిగా నిమగ్నం చేసారు. ప్రైవేటు గా M.A. Telugu కూడా కట్టాను. అక్కడ SAIMASTER NILAYAM కు వచ్చే భక్తుల సేవకు


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య సార్


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అవసరమైన పనుల్లో కూడా సార్ నాకు అవకాశం ఇచ్చారు. ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ సేవ సాయిలక్ష్మి అనే ఆమె విషయం. ఆమె కు ఏదో అనారోగ్యం. వళ్ళంతా పొట్టు గా రావటం ,మరెంతో అనారోగ్యం గాను ఉండేది. దానికి తప్పని సరిగా రోజు మందులు వాడాలని ఇంకెన్నో జాగ్రత్తలు చెప్పి ఇంక నయమవదని చెప్పారు. శ్రీ వెంకయ్య స్వామి వారి గొప్పదనం తెలిసి స్వామి కృపతో తగ్గుతుందని వచ్చి సాయిమాస్టర్ నిలయం లో వుంది. ఆమెకి స్వామి దయ వల్ల కొద్ది రోజుల లోనే నయమయింది. సార్ ఆమెను స్వామి ఆదేశించే వరకు గొలగమూడి దాటి వెళ్ళవద్దన్నారు. కాని, ఆమె ఎదో కారణం వల్ల వెళ్లి, స్వామి సన్నిధికి వెంటనే రాలేదు. ఆ వ్యాధి మరల తిరగబెట్టి తీవ్రమయి ఇంక వేరే మార్గం లేక శ్రీ స్వామి స్వప్నం లో హెచ్చరిక, సార్ letter ల హెచ్చరిక ల మేరకు గొలగమూడి చేరింది. ఈసారి వెంటనే తగ్గక, వ్యాధి ని భరించలేక, ఆత్మహత్య ప్రయత్నం చేసి మరింత ఇబ్బంది, తీవ్ర అనారోగ్యం తెచ్చుకుంది. కానీ శరీరంలో దుర్వాసన, వాపు మొ|| వచ్చినా శ్రీ సార్, ఆమెకు సాయిమాస్టర్ నిలయం లో ఆశ్రయం ఇచ్చి సేవ కూడా చేసేవారు. ఇంక వేరు దారి లేక నేనుకూడా ఆమెకు అవసరమైన కొన్ని సేవలు ఎంతో ఇబ్బంది గా ఉన్నా చేయడం జరిగింది. అలా సార్ నన్ను స్వామిని ఆశ్రయించిన వారి సేవలో కూడా నన్ను వినియోగించేవారు. ఇలా ఉండగా 2007 లో ఉద్యోగం గురించి ఆందోళన చెందుతున్న సమయం లో సార్ తో '4 సం. లు అయ్యింది జాబ్ రాలేదు' అంటే సార్ 6 సం. లు అవుతుంది అన్నారు (అలాగే కరెక్ట్ గా 6 సం || తరువాత జాబు వచ్చింది). B.Ed. కి అప్లై చేస్తానని సార్ కి చెబితే, చేయమని, డిగ్రీ cirtificate చేతుల్లో పట్టుకుని మరల తిరిగి రమ్మని చెప్పి B.Ed. చేయించారు. తరువాత M.Ed కూడా చేయించారు. తరువాత teacher ఉద్యోగం గొలగమూడి లోనే వచ్చింది. ఈ తరుణం లో ఒకసారి సాయి తో 'శివరత్నం ఇంకా అటు ఇటు ఆలోచిస్తున్నాడు, కాని స్వామి గొలగమూడి లోనే స్థిరం చేస్తారు' అన్నట్లుగానే ఇప్పుడు గొలగమూడి లో ఉంటూ ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించారు. సార్ కృప వల్ల ఏంతో అనారోగ్యం నుంచి బయటపడి (చచ్చి బ్రతికి), చక్కటి జీవనోపాధి లభించి, సద్గురు సాన్నిధ్యం లభించడమే కాక, నా ద్వారా మా తమ్ముడు, అన్న, చెల్లెళ్లను, మా కుటుంబమంతటి నీ తన పంచను చేర్చుకుని నడిపిస్తున్నారు.

చివరిగా, ఒకటి రెండు సార్ సర్వ సమర్ధత్వం గుర్తింప చేసే సంఘటనలు మీ తో పంచుకుని సెలవు తీసుకుంటాను. మా ఊరి లో ఒకసారి నా కారణంగా రెండు కరెంటు వైర్లు రాసుకుని చుట్టుపక్కల ఎలక్ట్రిక్ మోటార్లు అన్నీ కాలిపోయాయి. వారందరూ నా ఆర్ధిక పరిస్థితి కూడా లెక్క చేయకుండా వారి మోటార్ ల ధర చెల్లించమని గట్టి వత్తిడి చేసారు. నాకు దారిలేక తప్పించుకుని గొలగమూడి సార్ సన్నిధి కి వచ్చి చెప్పుకున్నాను. సార్ ఆ దారినే శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధి కి వెళ్లి అగ్ని గుండం లో కొబ్బరికాయ వేసి నిశ్చింతగా మా వూరు వెళ్ళమన్నారు. అలానే వెళ్ళగా ,ఇదివరకు ఏమీ జరగనట్లు ఇంక ఆ విషయమై ప్రస్తావనే లేదు! ముందు పోలీసుల వరకు వెళ్ళిన తతంగం ఇప్పుడు ఇలా సద్దు మణిగేటట్లు చేయటం ఆ సర్వసమర్దుని కే చెల్లింది. మరోసారి గొలగమూడి సత్సంగం లో మరల, మరల అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకున్నందుకు భీష్ముడంతటి వారికే చెల్లదని చెప్పారు. ఆ వారం చివరి లో నేను ప్రయాణిస్తున్న బస్సు లో ఒక తాగిన వ్యక్తి తన భార్య తోనే ఎంతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు అందరూ చూస్తున్నారు గాని ఏమీ పట్టించుకోలేదు. నాకు ఏ (సార్) ప్రేరణ వల్లనో ఎదిరించే సరికి అందరూ తోడు నిలిచారు. అతను నన్ను బెదిరించి


ఊరిలో ఎలా ఉంటావో చూస్తానన్నాడు. సార్ కు చెబితే అభయం ఇచ్చారు. ఎట్టి ఇబ్బంది కలుగలేదు. సార్ నాకు ఆరోగ్యం ప్రసాదించడమే కాక, నా కాళ్ళ పై నేను నిలబడి చక్కటి ఉద్యోగం చేసుకోటానికి కూడా చేసిన సహాయాలు అత్యద్భుతాలు. B.Ed., M.Ed సార్ చదివించి ధర్మాచరణకు, స్వామి సన్నిధి లో ఉండటానికి ఎంతో సౌలభ్యం కల్పించారు. అవి సద్వినియోగం చేసుకుంటూ, సార్ చూపిన మార్గంలో నిష్కామ కర్మ చేస్తూ వారి కృప పొందేలా నడపమని ప్రార్థిస్తున్నాను.

మీ,

శివరత్నం, గొలగమూడి.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ప్రారబ్ధము, మానవ యత్నము, శరణాగతి, సాధనల గూర్చి న శ్రీ భరద్వాజ మాష్టారి లెటర్ (శ్రీ సార్ వ్రాసిన "మాష్టారి బోదామృతం" నుండి):

126

## సుబ్బమాంబగారి లెటర్

21-5-83న పూజ్య మాష్టరుగారు శ్రీమతి టి.వి.సుబ్బమాంబ గారికి వ్రాసిన లేఖ

అమ్మా! నమస్కారములు. మీరు ఆత్రుతతో వ్రాసిన లేఖ చేరినది. చి॥ప్రసాదుకు ఇప్పుడే తగు జాబు వ్రాసాను. శ్రీ సాయికి కూడా చెప్పాను. ఆయన దయవలన చిరంజీవి క్షేమముగా ఉండగలడని ఆశిస్తాను.

మీకు నేను గట్టిగా చెప్పేదిదే. మీ కుటుంబ సమస్యలన్నింటినీ బాబాకు నివేదించి నిశ్చలంగా బాబాను స్మరిస్తూ ఎటునుండీ ఏ అవకాశమొస్తే దానిని బాబా పిలుపుగా స్వీకరించండి. మీకు తోచిన యత్నం మీరు చేస్తుండండి. తనను నమ్మినవారికి అన్నవస్త్రాలు లోటుండదని సాయి ప్రతిజ్ఞ. ఎంత కలవారైనా అనుభవించేది, కోరేది వీటినే. ఇక తక్కిన బాధ్యతలు కూడా అంటే బిడ్డలని ఆయనే చూడగలరు. కాని మీ యత్నం కావాలి. ఫలితం బాగున్నా పొంగక, బాగుండకుంటే కృంగక, చేయడం ధర్మం గనుక దానిని బాబా ఆజ్ఞగా భావించి యత్నించడమే. యత్నంతోటే అవులాయని కాదు. యత్నించవలసిన మన ఖర్మను నివారించుకొనుటకే. యత్నఫలితాలు వారి వారి బిడ్డల ప్రారబ్దాలమీద కూడా ఆధారపడుతాయని గుర్తించాలి. అనుకోకుండా మీ గర్భాన పుట్టినంత మాత్రాన సృష్టి అంతటికీ ఏ ధర్మాలున్నాయో అవి వారికి ఉంటాయికదా? అది మరచి అతివ్యామోహంలో వారి ప్రారబ్దం ఎలా ఉన్నా మన కోరిక నెరవేరాలంటే ఎలా? అది రామ, కృష్ణాదులకే చెల్లదు. కనుక ఏ వల్లిడైనా జగత్తులో ఇతరులకొస్తే ఎలావో, మనవారికొచ్చినా అలానేనని మీరు గుర్తించుకొనే సాయిని సేవించుకోవాలి. వారి బాధలు పూర్తిగా నివారణ కావాలంటే వారు బాబాను అంతగా ధ్యానించాలి గదా? వారి బదులు మనం చేసేది కొంతవరకే గనుక ఆశ, ధైర్యాధైర్యాలు వద్దు. ఏమీ యోచించకుండా ఏది ఎవరికి జరుగుతున్నా అది సృష్టిలో ఎవరికో వారి ప్రారబ్దానుసారం జరుగుతుందని తలచి మన సాధనను కొనసాగించాలి. లేకుంటే దైవంమీదకంటే వీరిమీదే ప్రీతైతే ఎలాగ? వారూ సాధనచేసి దైవ స్వరూపులయ్యేదాకా వారి బాధలు పూర్తిగా ఎలా నివారణ కాగలవు? మన బిడ్డ వచ్చింది గనుక పంట రేపే రావాలంటే రాదుగదా? మనకు ఈ లంపటంల్లో సాధన కుంటుపడితే జనులు

127

తప్పవు. జన్మలున్నంతవరకు ఈ మమకారాలుంటాయి. ఇంకెప్పుడు మన విముక్తికి సంపూర్ణంగా యత్నం చేసేది? అందుకే రామకృష్ణ పరమహంస అంటారు – నా సమస్యలన్నీ తీరాక నేను హృదయపూర్వకంగా సాధ చేస్తాననడం సముద్రములో అలలు ఆగాక స్నానం చేస్తాను అన్నట్లుంటుంది అని. అది మాయ ఆడే ఆట. సృష్టిలో సర్వజీవులూ సమానమేననీ, వా కర్మ సాధనలే వాటినుద్ధరించాలనీ గుర్తించి ధర్మాన్ని నిర్లిప్తంగా చేస్తుండని ఆయన దయను పొందేదెలా? నిజానికి భగవంతుడొక్కడే మనవాడు. ఆత్మ సదా మనలో ఉంటాడు. తక్కిన వారంతా అప్పులు రాబట్టుకోవటానికి జన జన్మకీ క్రొత్తవారొచ్చి పోతుంటారు. ఇది దృఢంగా గుర్తిస్తే గాని సాధ చేయలేము. ఈ వ్యామోహాలు వీడకుంటే బాబా - బాబా ఎలా అయ్యేవారు మన సంగతీ అంతే. ఎవరి సంగతి వాళ్ళది. ఈ విషయాలు సదా జ్ఞ యందుంచుకోండి. బాబా దయ చూపగలడు. సబూరి, నిష్ఠ కావాలి గదా?

ఇట్లు
భరద్వాజ



"కష్టాలు అనుగ్రహానికి గుర్తు" అన్న మాస్టారు మాట శ్రీ సార్ పట్ల ఎలా నిజమయిన్దో సార్ స్వయంగా వివరించిన లెటర్ (ఈ లెటర్ మనకు నిజమైన భక్తులు, భగవత్ విశ్వాసం గల వారు కష్టాలను ఇలా చూస్తారో, చూడాలో తెలుపుతుంది. "మన బాధ్యతలు కష్టాలు" అనే భావాన్ని ప్రక్కను పెట్టి, పిల్లల్ని తీర్చిదిద్దటం లో సహా ఎలా ఉండాలో సార్ చెప్పిన అరుదైన లెటర్):

గొలగమూడి
25-11-1998

శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెపల సుబ్బరామయ్య వ్రాయడం. మీ స్నేహితురాలు కోరిన అఖండ దీపం వత్తి ఈ కవరులో పంపుతున్నారు. ఆమెకు అందజేయవలసినది.

పూజ్యపాదులు ఆచార్య భరద్వాజగారు చెప్పిన మాట వేదవాక్కు. "కష్టాలు అనుగ్రహానికి గుర్తు" ఈ మాట సదా గుర్తుంచుకోండి. మనం ఈ మాత్రమైనా భగవంతునికి సేవ చేయగలుగుతున్నామనేదే దేవుని యొక్క కృపకు గుర్తు. మీకంటే ధనవంతులు ఎందరో ఉన్నారు, వాళ్ళంతా కార్లలో, మోటర్ సైకిల్ పై తిరుగుతూ అసలీ నరజన్మ ఎందుకు వచ్చిందో తెలియని అంధజీవితాన్ని విలాస జీవితాన్ని గడుపుతూ భగవంతుడు మనకనుగ్రహించిన సర్వసంపదలనూ మాత్రమే గాక శారీరక శక్తులకు కూడా వృధా చేయుచున్నారు.


మీరు పత్సంగం చక్కగా చేయండి. అది కేవలం మీ ఉన్నతి కొరకు భగవంతుడు అనుగ్రహించినదిగా హృదయ పూర్వకమైన ప్రేమతో భావించండి.

అచంచలమైన దీక్ష, బ్రహ్మ చర్యము, జిహ్వాచాపల్య రాహిత్యము, ఎక్కువకాలం భగవత్ స్మరణలో గడపడం అన్నం వండే దగ్గర నుండి ఇల్లు చిమ్మడం, బిడ్డలను పెంచడం సర్వం ఆయన అనుగ్రహించిన ఆయన సేవలుగా భావించి ప్రేమతో చేస్తుండండి. ఇది నాకు కావాలి అని బాబాను అడుగకుండా ఉండడమే ఉత్తమమైన సాధన. నీ ఇష్టమొచ్చినట్లు నడిపించమని ప్రార్థించండి. ఆస్తిపాస్తులు బిడ్డలకెట్లు అని చింతించవద్దు.

మాకు మానాన్న గారు చిల్లిగవ్వ ఇవ్వలేదు. మానాన్నగారు ఉన్నన్ని రోజులూ మా అమ్మ నిత్యం వడ్లు దంచి మాకు వండి పెట్టేది. హరిజన వాడలో గంపలో తీసుకుపోయిన సామానులు అమ్మి తెచ్చిన వడ్లు దంచి మాకు అన్నం వండి పెట్టేది. మరి ఈనాడు ఇంత ప్రయోజకులమైనామంటే అది మా తల్లిదండ్రులు మాకిచ్చిన ఆస్తిపాస్తుల వలన వచ్చిందా? గనుక నీవు నీ బిడ్డల భవిష్యత్తు ఎట్లా ఆస్తిపాస్తులు లేకుంటే అని చింతించవద్దు. వారికి మంచి సంస్కారకు, చక్కని విద్యా బుద్ధులు నేర్పించు. నీ రెక్కల క్రింద పెంచి పెద్ద చెయ్యి. ఇతరులకు సహాయము చేసే బుద్ధిని వారికి ఉగ్గుపాలతో పెట్టిన విద్యగా చేస్తుండు. ఏ వస్తువును గాని ధనమునేగానీ వృధా చేయరాదనే సంస్కారము నేర్పు. ప్రతి వస్తువు భగవంతుడు సృష్టించినదే, అది మనచేతికి భగవంతుడు ఇచ్చింది తోటి మానవులకు అది లేని వారికి అందించే దానికి కానీ దానిని మితిమీరి అనుభవించేందుకు కాదనే విషయం వారికి బాగా నేర్పు. బాబా ఏమి చేశారు. తాను భిక్షతో జీవిస్తూ తన్నాశ్రయించు వారికి సర్వ సౌకర్యములను అమర్చేవాడు. అర్ధరాత్రి వచ్చిన అతిథులకు అన్నం పెట్టమని రాధాకృష్ణమాయి ఇంటికి పంపేవారు. ఎన్ని మిఠాయిలు, పండ్లు వస్తే



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

బిడ్డలకు పెట్టేవారు భక్తులకి వారు. మనమూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. అందరినీ మంచి వసతి గృహములకు పంపి తాను మాత్రం పాడు బడ్డ మసీదులో ఉన్నారు. అది మనం నేర్చుకోవలసింది. ఇతరులకివ్వటంలో సంతోషం పొందాలి. అప్పుడు దైవకృప కల్గుతుంది.

చిన్నప్పుడు మా మేనత్త ఇచ్చిన కొత్త బట్టలు నేను హుందాగా ధరించి సంబర పడేవాడిని. మరి ఇప్పుడు కొత్త గుడ్డలే ఒకరికి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నాను. ఇది మా తల్లిదండ్రులు నాకిచ్చిన ఆస్థి వల్లనా అమ్మా.

11 వ క్లాసు (S.S.L.C.) ప్యాసై పది రూపాయలు తీసుకొని మా తల్లిగారి ఆశీస్సులతో మద్రాసు వెళ్ళాను. ఆ 10 రూపాయలు రాను పోను చార్జీలకు సరిపోతాయి. మరి మద్రాసులో హాస్టలులో చేరేందుకు తిరగాలి. చార్జీలకు డబ్బులేదు. కాలినడకే, అన్నం అసలు లేదు. అలాంటి స్థితిలో నుండి ప్రస్తుత స్థితికి ఎదిగాను. అది కేవలం దైవ కృపే. ఈ దైవకృప ఒకటే కారణమని నా నమ్మకం. చిన్ననాటి నుండి కూడా ఎందుకో తెలుయని దైవ భక్తి. గ్రామాంలోని పాడుబడ్డ దేవాలయంలోని శ్రీరాముల విగ్రహానికి తోటి ప్రజలందరినీ తీసుకపోయి అభిషేకం చేసేది. అలాగే గ్రామ దేవతలకు చేసేది. సాయంకాలం గరుడ స్థంభం తీసుకొని ఇంటింటికి తిరిగి నూనె భిక్షమెత్తి దేవాలయంలో దీపాలు పెట్టేవాళ్ళము. మమ్మల్ని చూచి ఒక భజన బృందం తయారయింది.

మాకొక హరిజన్ టీచరు వచ్చాడు. నా పుస్తకాలు చూచి ఆయన మహా ఆశ్చర్యచకితుడైపోయాడు. అసలు వాటిని ఎంత జాగ్రత్తగా వాడేవాడినో. ఆయనే నన్ను నెల్లూరులో చేరి చదవమని ప్రోత్సహించి మావాళ్ళు అధికంగా అశక్తులైతే, అన్నం తినకుండా నిరాహార దీక్ష చేయమని సలహా ఇచ్చాడు. అలా చేస్తే విధి లేక ఒకే సారి 7 వ తరగతిలో చేర్చారు. ఇదంతా ఎందుకంటే మనం చేసేదేమీ లేదు. అంతా దైవ ప్రేరితమే. మీరు చింతించవద్దు అని చెప్పేందుకే.

ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య

మన క్లిష్ట పరిస్థితులను కష్టాలు గా భావించక, భగవంతుని కి మానసికంగా శరణాగతి చెందడం ఎలాగో, దాని ఫలితమే మో తెలిపిన లెటర్ (శ్రీ సార్ ఈ భక్తురాలి అత్యంత కష్ట సమయం లో లెటర్ ద్వారా పూరటనిచ్చి, మార్గదర్శకత్వం చేయటమే కాక వారి బిడ్డల బాధ్యత రానున్న కాలంలో వహించిన మచ్చుతునక) :


గొలగమూడి
21-01-1999

పూజ్యగురు బంధువు శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మాష్టారు చెపుతున్నారు "మాయ తనకైతానే ఎవ్వరినీ తనను అతిక్రమించనివ్వదు. మనమే మన 'ప్రత్యేక ప్రయత్నంతో' మాయను అతిక్రమించాలి". అని తెలవిచ్చారు. మాయను అతిక్రమించనంతవరకూ మనకు దు:ఖం తప్పదు. మాయను అతిక్రమించే ప్రయత్నమే భక్తి, సాధన. దానిని మనకు శ్రీ మాష్టరు గారు అనుగ్రహించాలని రకరకాల కష్టాలు పెడుతుంటారు. ఆ కష్టాలను తట్టుకోలేక భగవంతుడు మనకేమీ చేయలేదనుకుంటాము. భక్తిని నేర్చుకోమని మనకు ట్రయినింగ్ ఇవ్వడంలో ప్రథమ సూత్రం కష్టాలు. వాటిని (కష్టాలను) కష్టాలుగా గాకుండా వారి ప్రసాదంగా స్వీకరించ గలిగితే ఎంత సంతోషంగా ఉంటుందో చెప్పలేను. అసలు మనం ఏమీ చేయలేము. అంతా ఆయనే చేస్తున్నాడు. ఆయన ఆడించే నాటక రంగంలో ఒక పాత్ర ఇచ్చి మనలను ఆడమన్నాడు అని గుర్తెరిగి నడుచుకుంటే దు:ఖమే లేదు. అట్లాగాకుంటే మనం కొన్ని ఊహించుకొని అలా జీవించాలనుకొని ప్రయత్నిస్తే అంతా దు:ఖమయమే అవుతుంది. అన్నీ ఉండీ భర్త దగ్గరే ఉండి, కార్లలో తిరిగే వారికి ఎంత దు:ఖం హృదయంలో ఉంటుందో ఎప్పుడైనా ఊహించారా? అందరికీ అలా ఉండదు. చాలా మందికి ఉంటుంది ఎందుకు? తీరని కోరికలే కారణం, ఉదాహరణకు: భర్తపై అనుమానం ఆ పైన ఇద్దరికీ తగాదా. కొందరికి స్నేహితులు మోసం చేసినందున బాధ. ఢిల్లీలో ఒకరికి ఒక ఇండ్ల ప్లాటు ఉంది. వాళ్ళు బాడుగ ఇంట్లో ఎక్కడో ఉన్నారు. ఆ ఇండ్ల ప్లాటును ఒక దుండగుడు ఎవరో ఒకరికి నాదేనని చెప్పి అమ్మేశాడు. కొన్నవాడు ఇల్లు సగం కట్టినాక అసలు వాళ్ళకు తెలిసి వచ్చి అడిగితే 20 రోజులలో మీకు డబ్బు ఇస్తాను. ఇప్పుడు stay తెచ్చి పని ఆపవద్దు అని బ్రతిమాలి వారంలో slab వేసి మరొకరికి అమ్మి వెళ్ళిపోయాడు - 20 రోజుల తర్వాత వచ్చి చూస్తే మనుషులు మారారు. ఇప్పుడు కోర్టుకు పోయారు. కోర్టులో 3 సంవత్సరముల నుండి కేసు నడుస్తుంది. వీళ్ళ మనసుకు అంతింత చికాకు కాదు. ప్లాటు ఖరీదు 10 లక్షల రూపాయలు, చూస్తూ పోగొట్టుకోలేరు. ఇలాంటి బాధలు ఎన్నో అన్నింటికి ఒకటే వైద్యం. సాయి మాష్టరు గారికి వప్పచెప్పి నిశ్చింతగా ఉండగలగడం. ఎట్లా ఉండగలగడం? భవిష్యత్తులో మనగతి ఎలా? మన పిల్లల గతి ఎలా అనే చింత లేకుంటే నిశ్చింతగా ఉండగలము. అంతా చేసేది ఆయనైతే మనం వేషగాళ్ళము మాత్రమేనని గుర్తిస్తే చింతేలేదు.

ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య సార్


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కష్టాలకు(ప్రారబ్ధానికి!) కారణమైన దుర్గుణాలు పోయేందుకు ఎలా స్వప్రయత్నం చేయాలో క్లుప్తంగా వివరించిన సార్ లెటర్:


ఓమ్

పట్టుదల, విశ్వాసము, ఓర్పు ఒకేసారి రావు. నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమ మందలి తప్పు, ఒప్పులను సమీక్షించుకోవాలి. ఒక 5 నిమిషాలు మనసులో విధిగా గుర్తుతెచ్చుకొని మనం తప్పు చేసినచోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరుగకుండా జాగ్రత్తపడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలు గదా! ఇప్పటి మన ప్రయత్నం ఎంత గట్టిగా ఉంటే అంత బాగా ఆయా దుర్గుణాలు పోయి సద్గుణాలు అలవడుతాయి. "వాచా శూరత్వం కాదు. కార్య శూరత్వం చూపు" అని పూజ్యపాదులు మాష్టరుగారు నన్ననేవారు. భగవంతునికి ఇచ్చిన కాలం మన సొంత పనులకు వాడుకోకుండా ముందుకు సాగండి.

నమస్తే
పె.సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) 40 రూ॥
2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English 30 రూ॥
3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil 50 రూ॥
4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు 15 రూ॥
5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు 15 రూ॥
6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 రూ॥
7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) 5 రూ॥
8 గురుస్తుతి 7 రూ॥
9 చూచి నేర్చుకో 8 రూ॥
10 శ్రీ మాస్టారుగారి బోధామృతం
(నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) 40 రూ॥
11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర 15 రూ॥
12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము 12 రూ॥
13 శ్రీ బూప్లె రంగప్పబాబుగారి దివ్యచరితము 8 రూ॥
14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర 4 రూ॥
15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర 15 రూ॥
16 శ్రీ యుద్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర 5 రూ॥
17 శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర 2 రూ॥
18 వార్తాలాపము 150 రూ॥
19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) 30 రూ॥
20 శ్రీ వాంచల్లిబాబా గారి దివ్యలీలలు 7 రూ॥
21 శ్రీ వెంకయ్యస్వామి అరతులు 5 రూ॥
22. శ్రీ శ్రీ శ్రీ నల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు 4 రూ॥

1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మానసబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనసుండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర